అధికారులు సమన్వయంతో పనిచేయాలి


అధికారులతో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

మౌలాలి: బండ చెరువు వాకర్స్ ఫిర్యాదులు మేరకు వాకింగ్ ట్రాక్‌ను కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అధికారులతో కలిసి సందర్శించారు. పార్కు ప్రవేశానికి మరమ్మతులు, టాయిలెట్స్, శుభ్రత నిర్వహణ, వాహనాల పార్కింగ్, స్ట్రీట్ లైట్స్ సమస్యలను పరిష్కరించేలా సంబంధిత శాఖలను కార్పొరేటర్ కోరారు. సమస్యలను అన్ని శాఖలతో చర్చించి పార్కులోని వివిధ ప్రాంగణాల అభివృద్ధికి ప్రతిపాదనలు ఉంచి, వీలైనంత త్వరగా మంజూరయ్యేలా ప్రయత్నాలు చేస్తానని కార్పొరేటర్ వాకర్స్‌కు హామీ ఇచ్చారు. ఏఈ సత్యలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ మంజుల హార్టికల్చర్ సూపర్‌వైజర్ వెంకటేష్, వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శివరాజ్, లల్వానీకాలనీ, ప్రెసిడెంట్ నరేష్ ఉన్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, బీజేపీ నేతలు ఓంప్రకాష్, శ్రీకాంత్, ఉమాకాంత్, సాయి, సురేష్ పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా


సిటిజన్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని సిటిజన్ కాలనీలో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, పార్కులో పిల్లల ఆటవస్తువులు కల్పించాలని కాలనీవాసులు కార్పొరేటర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అల్వాల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ. మహేష్, ఏఈ. రవళి, ఎస్ఎస్ ప్రభాకర్, వాటర్ వర్క్స్ మేనేజర్ రమేష్, ఏఎంహెచ్ఓ రజిని, అఫ్రోజ్, కాలనీవాసులు రాము, సెల్వరాజు, లక్ష్మయ్య, కేశవరావు, వినోద్, స్థానిక నేతలు బొబ్బిలి సురేందర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, వెంకటేష్, దేవేందర్, వివిరావు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి


సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్: అల్వాల్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో కోరారు. బుధవారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశానికి కార్పొరేటర్ హాజరై పలు సమస్యలు, తదితర అంశాలపై చర్చించారు.

కొనసాగుతున్న కుటుంబ సర్వే

కుషాయిగూడ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబసర్వే కొనసాగుతోంది. బుధవారం చర్లపల్లి కార్పొరేటర్ ఇంట్లో అధికారులు సర్వే నిర్వహించి కుటుంబ వివరాలను సేకరించారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేతో రాష్ట్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధిపై స్పష్టత వస్తుందన్నారు. కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలన్నారు.


వివరాలు నమోదు చేస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి

వర్మీ కంపోస్టును పునః ప్రారంభించాలి


వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు

బోడుప్పల్: నగర పాలక సంస్థ పరిధిలో తడి చెత్త, పొడి చెత్త సేకరణ, వర్మీ కంపోస్టును పునః ప్రారంభించాలని కోరుతూ.. బుధవారం ఫెడరేషన్ ప్రతినిధులు మేయర్ తోటకూర అజయ్‌యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. వ్యర్థాలను తడి,పొడి చెత్తగా వేరు చేసి సేకరించడం వల్ల డంపింగ్ యార్డులోని చెత్తను తొలగించేందుకు సులువుగా ఉంటుందన్నారు. ఫెడరేషన్ అధ్యక్షులు అబ్రహం లింకన్, కార్యదర్శి గడ్డం యాదగిరి, ముఖ్య సలహాదారులు కె. వెంకటరావు, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేలా చర్యలు తీసుకోవాలి



మేడ్చల్: మేడ్చల్ మీదుగా వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లను మేడ్చల్ రైల్వేస్టేషన్‌లో నిలిపేలా తగిన ఆదేశాలు జారీచేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో రైల్వే సమస్యలను పరిష్కరించాలని ఎంపీ కోరుతూ.. మంత్రికి ఢిల్లీలో వినతి పత్రం అందజేశారు. నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిలను వెంటనే పూర్తి చేయించాలని, కరోనా సమయంలో జర్నలిస్టులకు నిలిపివేసిన రైల్వే పాసులను పునరుద్ధరించాలని కోరారు. మేడ్చల్ స్టేషన్‌లో కృష్ణ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం, నర్సాపూర్, దేవగిరి, జైపూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను మేడ్చల్‌లో నిలపాలని కోరారు. మేడ్చల్ పరిధిలోని మేడ్చల్, గుండ్లపోచంపల్లిలో నిర్మిస్తున్న ఆర్‌యూబీల పనులు నత్తనడకన నడుస్తున్నాయని, త్వరగా పూర్తి చేయించాలరు. మేడ్చల్-సికింద్రాబాద్, సికింద్రాబాద్-ఘట్‌కేసర్ రూట్‌ల మధ్య ఎంఎంటీఎస్ ట్రైన్‌ల సంఖ్య పెంచాలని, సమయపాలన పాటించేలా చూడాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఎంపీ ఈటల రాజేందర్ విన్నవించారు.

స్వచ్ఛ మున్సిపాలిటీ వైపు అడుగులు

- పరిశుభ్రతపై ప్రజల్లో పెరుగుతున్న అవగాహన
- చెత్త రహిత ప్రాంతంగా ఉప్పల్ సర్కిల్
- వినూత్న కార్యక్రమాలు చేపడుతున్న అధికారులు


వ్యర్థాలను పారబోసే ప్రాంతాలను చిత్రీకరించే వాహనం

ఉప్పల్: జీహెచ్ఎంసీ ఉప్పల్ సర్కిల్ ప్రస్తుతం ఆదర్శ మున్సిపాలిటీ వైపుగా అడుగులు వేస్తోంది. చెత్త రహిత ప్రాంతంగా అనేక వినూత్న కార్యక్రమాలను చేపట్టి ఇప్పటికే పలు మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచింది. ముఖ్యంగా చెత్త పాయింట్ల వద్ద ఏర్పాటు చేసిన వాయిస్ మేసేజ్‌తో సీసీ కెమెరాల ఏర్పాటు సఫలీకృతమైంది. నిత్యం ఉదయం 6 గంటల వరకు గుట్టలుగుట్టలుగా చెత్త పోగయ్యే ప్రాంతాలు ఇప్పుడు ఆ ప్రాంతంలో కూర్చుని సేదతీరే విధంగా మారాయి.

చెత్త వేయొద్దనే వాయిస్‌తో..

వ్యర్థాలను ఇష్టానుసారంగా పారవేయొద్దంటూ.. వచ్చే వాయిస్‌తో చాలా వరకు స్థానికుల్లో అవగాహన పెరిగింది. ఇప్పుడు ఆ ప్రాంతాలు చెత్త రహితంగా మారాయి. వ్యర్థాలను ప్రజలు ఇంటి ముందుకు వచ్చే ఆటోరిక్షాకు అందజేయడం గొప్ప మార్పుగా వారు భావిస్తున్నారు.

ఈ ఆలోచన ఎలా వచ్చిందంటే..

'కారులో ప్రయాణించేటప్పుడు సీటుబెల్టు అలారమ్ డ్రైవర్లు, ఇతరులను అలర్ట్ చేస్తుంది. అలాంటప్పుడు ఇంట్లోని చెత్తను రోడ్డు మీద పారవేసేటప్పుడు అలానే ఒక కాషన్ మాదిరిగా వాయిస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తే బాగుంటుందన్న ఆలోచన తట్టింది. ఆలోచన వచ్చిందే తడవుగా ఉన్నతాధికారుల అనుమతి తీసుకుని ఆచరణలో పెట్టాం. అంతే అందరిలో ఆలోచన ప్రారంభమైందని' డీసీ అంజనేయులు వివరించారు.


కూడళ్లలో సీసీ కెమెరాలు, వాయిస్ మైక్

చెత్త రహిత మున్సిపాలిటీగా...

మనం ఉండే ప్రాంతం పరిశుభ్రంగా ఉండాలన్న తపన ప్రతి ఒక్కరిలో ఉండాలని, కేవలం అధికారుల్లో వస్తే సరిపోదన్నారు. దీనికి కాలనీ అసోసియేషన్లు ముందుకు రావాలని పేర్కొన్నారు.

మార్పు మన నుంచే రావాలి..



నెలకు రూ. 3 లక్షల జరిమానా లక్ష్యంగా పెట్టుకున్నాం. ఉప్పల్ సర్కిల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి అనేక ప్రయత్నాల్లో ఇదో భాగం. సర్కిల్ పరిధిలో 100 కెమెరాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నాం. అందుకు విరాళాలు ఇచ్చేందుకు కాలనీ సంఘాలు, అపార్టుమెంట్ అసోసియేషన్లు ముందుకురావాలి.

– ఆంజనేయులు, ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్

- ఉప్పల్ సర్కిల్ పరిధిలో 35 వరకు వాయిస్‌తో కూడిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నామని, దీని వల్ల దాదాపు చెత్త డంపింగ్ ప్రాంతాలు పరిశుభ్రంగా మారాయని డీసీ స్పష్టం చేశారు.

షట్టర్ల నిర్మాణంపై ఫిర్యాదు

బోడుప్పల్: చెంగిచర్ల విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న అక్రమ షట్టర్ల నిర్మాణాన్ని నిలిపేయాలని 1వ డివిజన్ కార్పొరేటర్ బింగి జంగయ్యయాదవ్ బుధవారం కమిషనర్ రామలింగంకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పాఠశాల వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా చెట్లను తొలగించి, మెయిన్‌రోడ్డుకు 11 షట్టర్లను నిర్మిస్తున్నారన్నారు. వీటికి ఎలాంటి అనుమతులు లేవని, ఇదే విషయమై కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. ప్రస్తుతం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, అధికారులు వెంటనే స్పందించి పనులను నిలిపేయాలని, లేదంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

రేపు లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం

గౌతంనగర్: మాసశివరాత్రి సందర్భంగా గౌతంనగర్ డివిజన్ శ్రీజయగిరి లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రమాదేవి ప్రకటించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకి లక్ష్మీనరసింహస్వామి కల్యాణమహోత్సవం, సాయంత్రం 4 గంటలకు సహస్ర లింగార్చన, సాయంత్రం 7 గంటల నుంచి ఆకాశ పర్వత దీపదర్శనం, కొండపైన పర్వత దీప దర్శనం ఉంటుందన్నారు. కొండ మొత్తం లక్ష దీపాలతో అలంకరణతో లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు. వివరాలకు 9000760076.

రేణుకా ఎల్లమ్మ కల్యాణం


బోడుప్పల్: రేణుకా ఎల్లమ్మ కల్యాణాన్ని 13వ డివిజన్ కార్పొరేటర్ దానగల్ల అనితా యాదగిరి దంపతులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేటర్లు బొమ్మక్ కల్యాణ్‌కుమార్, చీరాల నర్సింహ్మ గోపురాము తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థిని ప్రతిభ


వర్షిణీని అభినందిస్తున్న స్కూల్ డైరెక్టర్ చంద్రమౌళి

మౌలాలి: విద్యార్థులకు చదువుతోపాటు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ముఖ్యమని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ ఈ.చంద్రమౌళి అన్నారు. ఇటీవల మేడ్చల్ జిల్లా, గాగిల్లాపూర్ ఎస్ఎస్‌కేకే హైస్కూల్‌లో జరిగిన జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల్లో జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో 350 పాఠశాలలు పాల్గొన్నాయి. 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని వర్షిణి ×రీసైక్లింగ్ ప్లాస్టిక్ ఆర్.ఆర్.ఆర్.₹ అనే అంశంతో రూపొందిన ప్రాజెక్టు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి రావడం గర్వంగా ఉందని, స్కూల్ డైరెక్టర్ చంద్రమౌళి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా విద్యాధికారి విజయ్‌కుమారి విద్యార్థినికి బహుమతి ప్రదానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ జాన్‌సురేష్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరుడిగా ఉమామహేశ్వరస్వామి


స్వామివారి దర్శనం


సామూహిక పూజలు చేస్తున్న భక్తులు

గౌతంనగర్: కార్తీ మాసం సందర్భంగా వాణీనగర్‌లోని విజయ వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. రాజరాజేశ్వర స్వామి అలంకరణలో ఉమమహేశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చాడు. 28న సాయంతం 5 గంటలకు ఉమామహేశ్వరస్వామి, నందీశ్వరుడికి ఏకకాలంలో 11 రకాల ద్రవ్యాలతో అభిషేకం ఉంటుందని, ఆలయ అర్చకులు తెలిపారు. 29న శుక్రవారం ఉదయం 6.30 గంటలకు సాముహిక అభిషేకాలు ఉంటాయని ప్రకటించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సామూహిక రుద్రాభిషేకం..

రామంతాపూర్: ఓల్డ్ రామంతాపూర్‌లోని పురాతన మల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం కార్తీకమాసం సందర్భంగా భక్తులు స్వామివారికి సామూహిక రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మోత్కూరు శేఖర్‌బాబుశర్మ మాట్లాడుతూ.. బోలా శంకరుడైన శివయ్యను కార్తీకమాసంలో అభిషేకిస్తే కోరిన కోరికలు నెరవేరి అన్ని శుభాలే కలుగుతాయన్నారు. ఆలయ చైర్మన్ నామ్‌రాజిరెడ్డి కమిటీసభ్యులు పాల్గొన్నారు.

చిన్నరాయుని చెరువును అభివృద్ధి చేయండి


వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్: అల్వాల్ డివిజన్ పరిధిలోని పాత అల్వాల్ చిన్నరాయుని చెరువును అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని కోరుతూ ఏడబ్ల్యూఏటీమ్ సభ్యులు, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డితో బుధవారం ఇరిగేషన్ ఈఈ నారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. చిన్నరాయుని చెరువు సమీపంలో చేపట్టిన సీవరేజ్ పనులతో పాటు డ్రైనేజీ, డైవర్షన్ పనులను పూర్తి చేయాలని, ఇప్పటికే మంజూరైన నిధులతో చెరువు చుట్టూ ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. ఏడబ్ల్యూఏటీమ్ అధ్యక్షులు డాక్టర్ హరిబాబు, ప్రతినిధులు లారెన్స్, వాసు, డీఎస్ఎన్ శర్మ, శ్రీధర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధనవంతుల మైండ్‌సెట్‌కు దిక్సూచి !

'మనీ విటమిన్' పుస్తకావిష్కరణలో వక్తలు


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

లక్డీకాపూల్: తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ ఫైనాన్షియల్ అడ్వైజర్, తెలుగు అసెట్స్ ఫౌండర్ చీకటి శ్రీనివాస్ రచించిన 'మనీ విటమిన్' పుస్తకం ధనవంతుల మైండ్‌సెట్‌కు దిక్సూచిగా నిలుస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం ఉప్పల్ భగాయత్‌లో జరిగిన కార్యక్రమంలో పుస్తకావిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దేశంలోనే కాదు.. విదేశాల్లో కూడా ఉన్న పలు పరిశ్రమలకు దాదాపు రెండు దశాబ్దాల పాటు టెక్నికల్ అడ్వైజర్‌గా పనిచేసిన శ్రీనివాస్ నష్టాల్లో ఉన్న కంపెనీలను లాభాల బాట పట్టించారన్నారు. కరోనా సమయంలో జన జీవనం అస్తవ్యస్తమైన పరిస్థితుల్లో ఆర్థిక క్రమశిక్షణపై ప్రజలను చైతన్యవంతం చేయాలని నిర్ణయించుకున్నారన్నారు. ఉద్యోగ నిర్వహణలో తన అనుభవాలను, పుస్తక పఠనంతో తనకు లభించిన విజ్ఞానాన్ని తెలుగు ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో 'తెలుగు అసెట్స్' అనే మాధ్యమం ద్వారా నిత్యం ఆర్థిక పాఠాలను అందిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు నిత్యం తాను చెబుతున్న పాఠాలనే పుస్తకరూపంలో తీసుకొచ్చారన్నారు. 'ధనవంతులు ఎలా ఆలోచిస్తారు? ధనవంతుల మైండ్‌సెట్‌ను అందరూ ఎలా అలవర్చుకోవాలి ?' అనే కోణంలో ఈ పుస్తకం రాశారన్నారు. సీనియర్ జర్నలిస్టు సప్తగిరి, ఫైనాన్షియల్ అడ్వైజర్ రాంప్రసాద్, రియల్ ఎస్టేట్ నిపుణులు వెంకట్‌రాజ్, ఓం ప్రకాష్, ఎడ్యుకేటర్ వశిష్ట తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న నల్ల మోహన్‌రెడ్డి


కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్‌తో కలిసి మొక్క నాటుతున్న దృశ్యం

ఎమ్మెల్యే బండారికి శుభాకాంక్షల వెల్లువ

కుషాయిగూడ/రామంతాపూర్: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కీసరకు చెందిన పారిశ్రామికవేత్త నల్ల మోహన్‌రెడ్డి ఆయనను కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బండారి నీలంరెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు శుభాకాంక్షలు చెప్పారు.

మల్లాపూర్: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణుల మధ్య నాచారంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ముందుగా మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ చౌరస్తా, నాచారంలో మొక్కలు నాటి, కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేసి పుస్తకాలు, పెన్నులను అందజేశారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు శాంతిసాయిజెన్‌శేఖర్, పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, శిరీషాసోమశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు, జెట్ట కిషోర్, పాలకూరి సరితాశ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కేక్‌కటింగ్‌లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జ్యోత్స్నానాగేశ్వర్‌రావు


కరవాలంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మేడిపల్లి: 11కేవీ ధరణికాలనీ ఫీడర్ 33/11కేవీ పీఅండ్‌టీ కాలనీ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మత్తుల కారణంగా 11కేవి ధరణి కాలనీ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం10.30 గంటల నుంచి మధ్నాహ్నం 4.00 గంటల వరకు సాయిహిల్స్, పీఅండ్‌టీ కాలనీ, భరత్‌పురికాలనీ, శ్రీనివాసనగర్, వినాయకనగర్, సంపూర్ణ కాలనీ మేయిన్‌రోడ్డు, క్రాంతికాలనీ, సాయిరాం నగర్, గ్రీన్‌ల్యాండ్స్ కాలనీ, పంచవటీకాలనీ, విహారిక కాలనీ, కాకతీయనగర్‌కాలనీ, ధరణి కాలనీల్లోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు విద్యుత్ అధికారులు ప్రకటించారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అభివృద్ధి పనుల పరిశీలన


పెన్సింగ్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: ఓల్డ్ మల్లాపూర్‌లోని మున్సిపల్ గ్రౌండ్‌లో జరుగుతున్న చైన్ లింక్ ఫెన్సింగ్, అభివృద్ధి పనులను మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్‌లో మల్లాపూర్ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఎస్వీ శివకుమార్, పీఆర్ ప్రవీణ్, దయాకర్‌రెడ్డి, ఎస్వీ శ్రీనివాస్, నర్సింగ్, వెంకట్‌రెడ్డి, కుమార్‌యాదవ్ తదితరులున్నారు.

గొర్రెల పెంపకం దార్ల సమస్యలు పరిష్కరించాలి

సాక్షి,సిటీబ్యూరో: గొర్రెల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌కు సంఘం జిల్లా ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా రెండోవిడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. గొర్రెల పంపిణీలో అవినీతి సాకుతో ఏడాదిపాటు కాలయాపన చేసిన ప్రభుత్వం మూడేళ్ల కిందట గొర్రెల కోసం చెల్లించిన డీడీలను తిరిగి ఇవ్వడం వల్ల గొల్ల, కురుమలు ఆర్థికంగా నష్టపోయారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన, ఎలాంటి పరిహారం రాలేదన్నారు. గొర్రెల పెంపకం దార్ల సహకార సంఘాలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం జిల్లా నాయకులు కొమురయ్య, కుమార్, గోపాల్, వీరేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్


కలెక్టర్ గౌతమ్‌ను సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్

మేడ్చల్: మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకరించిన నర్సింహులుయాదవ్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రును కలిశారు. అంతాయిపల్లిలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయన కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డిను కలిశారు. మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం సహకారం అందించాలని కోరారు.

ప్రజాపాలన విజయోత్సవాలు


యాదారంలో ప్రజాపాలన కళాయాత్ర

శామీర్‌పేట్/మేడ్చల్‌రూరల్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాలు 2024లో భాగంగా మేడ్చల్ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల రెండు బృందాలు ప్రజాపాలన కళాయాత్ర బుధవారం మేడ్చల్, శామీర్‌పేట మండలాల్లో కొనసాగింది. మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్, సైదోనిగూడ, సోమారం గ్రామాల్లో అలాగే శామీర్‌పేట మండలంలోని యాడారం, మురహరిపల్లి, లాల్‌గడి మలక్‌పేట గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, పద్మ, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతు పండుగను విజయవంతం చేయాలి

సాక్షి,సిటీబ్యూరో: ప్రజాపాలనా–ప్రజా విజయోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ నెల 28 నుంచి 30 వరకు మూడ్రోజుల పాటు జరిగే రైతు పండుగను విజయవంతం చేయాలని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రకళ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి 29న మేడ్చల్ జిల్లా నుంచి 200 మంది రైతులను బస్సుల్లో తీసుకెళ్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో రైతులు తిలకించేందుకు వివిధ కంపెనీలు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులకు సంబంధించిన స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నారన్నారు. అలాగే, వ్యవసాయ పంటల సాగు తదితర అంశాలపై వర్క్ షాపు, శాస్త్రవేత్తలతో ఇష్టాగోష్టులు ఉంటాయన్నారు.